## చదువు చదువు చదువు

పల్లవి : చదువు చదువు చదువు ..2..
చదువే మనకు ఆరంభం - చదువే మనకు ఆరాధ్యం
చదువే మనకు ఆద్యంతం - చదువే మనకు ఆధారం ..చదువు..

చరణం : ఆది నుండి నేటి వరకు - ప్రతి ఒక్కరి బాట చదువు
చిన్న నుండి పెద్ద వరకు - ప్రతి ఒక్కరి మాట చదువు
పురిటి నుండి పాడె వరకు - ప్రతి ఒక్కరి పాట చదువు
మధ్యనున్న జీవితాన - లేని క్షణము ఏది చదువు?
లేని క్షణము ఏది చదువు? ..చదువు..

చరణం : అఆఇఈ అనుకుంటూ - అక్షరాలు దిద్దు చదువు
అమ్మ ఆవు ఇల్లంటూ - జీవితాన్ని చూపు చదువు
సుఖమయ జీవన దిశగా - సాగుతోంది సైన్సు చదువు
ప్రగతి పథం లక్ష్యంలో - లేని అడుగు ఏది చదువు?
లేని అడుగు ఏది చదువు? ..చదువు..

చరణం : శ్రద్ధ ఉంటే చదువు సాగు - చక్కగా సాగుతుంది
చేదు వ్రేళ్ళు అయినా భలే - తియ్యని పండ్లిస్తుంది
చక్కగా చదువుకుంటే - మంచి కొలువు వస్తుంది
బంగరైన చదువు కన్న - మిన్నయైనదేముంది?
మిన్నయైనదేముంది? ..చదువు..
చదువుతో జయిస్తా .......... చదువుతో గెలుస్తా ..2..
చదువుతో సాధిస్తా ........... నే చదువుతో సాధిస్తా
నే చదువుతో సాధిస్తా
నే చదువుతో సాధిస్తా

**రచన**
**వి.నాగమూర్తి**

## చదవాలి చదవాలి చిన్నా...

పల్లవి : చదవాలి చదవాలి చిన్నా - చదువే మన భవిత చిన్నా ..చదవాలి..

చరణం : చక్కగా చదవాలి - చక్కగ చదివించాలి ..2..
మనం ఎదిగి తనువు ఒదిగి
తోటి వారి ప్రగతికి తోడవ్వాలి ..మనం.. ..చదవాలి..

చరణం : చదువే మన జీవితమని - తెలిసి నడచుకోవాలి
తెలిసి కొని జీవితాన - మంచి విద్య నేర్వాలి
..చదువే.. ..చదవాలి..

చరణం : విజ్ఞాన రంగంలో - ప్రగతిని సాధించాలి
పుడమికే వన్నె తెచ్చు - మంచి పేరు పొందాలి
..విజాఇన.. ..చదవాలి..

చరణం : నవ సమాజ నిర్మాణపు - తొలి అడుగే చదువు
ఆ చదువు పొందుటకు - నువ్వు వెయ్యి అడుగు
..నవ.. ..చదవాలి..

చరణం : చదువుంటే తీరుతుంది - మన చీకూ చింత
చదువుంటే నడుస్తాము - గెలుపు దారులంట
..చదువు.. ..చదవాలి..

**రచన**
**వి.నాగమూర్తి**

## చదువంటే ఓ గొప్ప సిరి

పల్లవి : చదువంటే ఓ గొప్ప సిరి - చదువుకు సాటి లేదే మరి ..చదువంటే..

చరణం : సాధించాలి కష్టే ఫలి - సాధిస్తేను విజయం సుమీ ..సాధించాలి..
వెతలు తీర్చు దారిదే సుమీ - సుఖ జీవనపు బాటే సుమీ ..వెతలు..
చదువే కష్టాల కోర్చి నేర్చితే ..2..
అది బ్రతుకు తెరువు చూపే తల్లిరా ..చదువంటే..

చరణం : చిరు ప్రాయాన చింత లేకుండ - చదువు కొనుటె లాభం ..చిరు..
స్నేహాలన్ని మేలుగా ఉంటే - విద్య వచ్చు సులభం ..స్నేహాలన్ని..
చదువే లేని జీవితం ..2..
చుక్కాని లేని నావ లోన పయనం ..చదువంటే..

చరణం : చదువే మనకు ఆహారం - చదువే మనకు పానీయం ..చదువే..
చదువే మనకు ఆహార్యం - చదువే మనకు ఆధారం ..చదువే..
చదువే ఆసక్తి ఉండి నేర్చితే ..2..
మన జీవితాన అన్ని గెలుపు తీరాలే ..చదువంటే..

**రచన**
**వి.నాగమూర్తి**